

ఒంగోలు గంటాపాలేనికి చెందిన టీడీపీ నాయకుడు వేమ శ్రీను గురువారం వైఎస్సార్ సీపీలో చేరారు. ఒంగోలు ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి స్థానిక తన నివాసంలో వైఎస్సార్ సీపీ కండువా వేసి ఆహ్వానించారు.

క్లుప్తంగా

నర్మదా పుష్కరాలకు బాలినేనికి ఆహ్వానం



పుష్కరాల ఆహ్వాన పత్రిక అందజేస్తున్న మైనంపాటి సాయి, నిర్వాహకులు

ఒంగోలు మెట్రో: క్రోధి నామ సంవత్సరం నర్మదా పుష్కరాలు చైత్రమాసం మే నెల ఒకటో తేదీ నుంచి వైశాఖమాసం మే నెల 12వ తేదీ వరకు జరగనుండగా, మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డిని సతీస మేతంగా పుణ్యస్నానానికి ఆహ్వానిస్తూ కాశీ ఋుష్యాశ్రమం నిర్వాహకుడు శ్రీకంఠ బాబాజీ ఆధ్వర్యంలో కాలభైరవ ఉపాసకుడు మైనంపాటి సాయికుమార్ గురువారం ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా బాలినేని మాట్లాడుతూ నర్మదా పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో సోమ సుబ్బారావు, ఎం.కె.కిషోర్, పిరుమాళ్ పాల్గొన్నారు.

నగరంలో నేడు ఎమ్మెల్యే బాలినేని కార్యక్రమాలు

ఒంగోలు: ఒంగోలు ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి శుక్రవారం నగరంలో జరిగే పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఉదయం 10 గంటలకు స్థానిక వైఎస్సార్ సీపీ జిల్లా కార్యాలయంలో డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి కార్యక్రమంలో పాల్గొంటారు. 10.15 గంటలకు స్థానిక 13వ డివిజన్‌లోని కబాడీపాలెం కమ్యూనిటీ హాలు వద్ద జరిగే మన ఒంగోలు–మన వాసన్న ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. సాయంత్రం 5 గంటలకు నూతన కూరగాయల మార్కెట్ వద్ద ఉన్న షాదీఖానాలో దోస్తీ ఫౌండేషన్ షేక్ మహబూబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రంజాన్‌తోఫా కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం 5.30 గంటలకు స్థానిక కబాడీపాలెంలో మన ఒంగోలు–మన వాసన్న ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొంటారు.

హెడ్‌మాస్టర్ కుటుంబానికి నగదు సాయం

ఒంగోలు రూరల్: మండలంలోని కరవది జెడ్పీ హైస్కూల్ పూర్వ హెడ్‌మాస్టర్ ఎస్.హనుమంతరావు కుటుంబ సభ్యులకు పూర్వ విద్యార్థులు, పూర్వ రాష్ట్ర జాతీయ క్రీడాకారులు గురువారం రూ.50,000 ఆర్థికసాయం అందజేశారు. హెడ్‌మాస్టర్ కుమారుడైన మురళికి ఆ మొత్తాన్ని అందించారు. ఎస్.హనుమంతరావు మెమోరియల్ ట్రస్టు మెంబర్లు అయిన ఆర్‌ఎంపీ ప్రభాకర్ కుమార్, భాస్కర్‌రెడ్డి, పెద్దసుబ్బారెడ్డి, చిన్నసుబ్బారెడ్డి, నాగిరెడ్డి, గుట్లపల్లి కోటి తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా మద్యం అమ్ముతున్న మహిళ అరెస్టు

మద్దిపాడు: మండలంలోని నందిపాడు గ్రామ శివాలయం వెనుక అక్రమంగా మద్యం అమ్ముతున్నారంటూ అందిన సమాచారం మేరకు మద్దిపాడు ఎస్సై వి.మహేష్ తన సిబ్బందితో కలిసి దాడి చేశారు. అక్కిరెడ్డి అరుణ అనే మహిళ గ్రామస్తులకు మద్యం సీసాలు అమ్ముతుండగా అదుపులోకి తీసుకున్నారు. ఆమె వద్ద నుంచి 8 క్వార్టర్ బాటిళ్లను స్వాధీనం చేసుకుని ఎక్సైజ్ చట్టం ప్రకారం అరెస్టు చేశారు.

742 పొగాకు బేళ్ల విక్రయం

సంతనూతలపాడు: మండలంలోని పేర్నమిట్ట పరిధిలో గల ఒంగోలు ఒకటో పొగాకు వేలం కేంద్రంలో గురువారం నిర్వహించిన వేలంలో నేలటూరుకు చెందిన 857 పొగాకు బేళ్లను వేలానికి ఉంచారు. వాటిలో 742 బేళ్లను విక్రయించారు. వివిధ కారణాలతో 115 బేళ్లను తిరస్కరించారు. కిలో పొగాకుకు అత్యధిక ధర రూ.233, అత్యల్ప ధర రూ.220, సరాసరి ధర రూ.229.35 లభించింది. వేలంలో 22 కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు. వేలంను నిర్వహణ అధికారి రవికాంత్ పర్యవేక్షించారు.

పశువుల పాక దగ్ధం

కొత్తపట్నం: పశువుల పాక కాలి బూడిద కాగా, 3 పశువులకు తీవ్ర గాయాలయ్యాయి. 11 గేదెలు సురక్షితంగా బయటపడ్డాయి. కొత్తపట్నం మండలం డీడీకాలనీలో తుపాకుల హరిబాబుకు 10 గేదెలు, 4 దూడలు ఉన్నాయి. రోజువారీగా మేత వేశాడు. విద్యుత్ స్పార్క్ వచ్చి మంటలు చెలరేగాయి. అక్కడే ఉన్న హరిబాబు మంటలు చూసి గేదెలకు తాళ్లను తీసి వదిలేశాడు. 10 గేదెలు, 4 దూడలు వదిలేసేటప్పటికి ఆలస్యం కావడంతో మంటలు ఎక్కువయ్యాయి. 3 గేదెలకు తీవ్ర గాయాలయ్యాయి. ఫైరింజన్‌కు సమాచారం అందించగా వచ్చి మంటలు అదుపుచేశారు. పశువైద్యాధికారి సంఘటన స్థలానికి చేరుకుని మూడు గేదెలకు చికిత్స చేశారు.

వైఎస్సార్ సీపీతోనే సంక్షేమ పథకాలు

- ఒంగోలు 28వ డివిజన్ నాయకులతో ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి

ఒంగోలు: సంక్షేమ పథకాలు ప్రజలకు అందాలంటే అది వైఎస్సార్ సీపీ ప్రభుత్వంతోనే సాధ్యమని ఒంగోలు ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డి అన్నారు. గురువారం స్థానిక తన నివాసంలో 28వ డివిజన్ కార్పొరేటర్, డివిజన్ అధ్యక్షుడు, ఇన్‌చార్జి, కన్వీనర్లు, గృహ సారథులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ఆయన సమీక్షించారు. రాబోయే ఎన్నికల కోసం ప్రతిఒక్కరూ ఓటర్లను వ్యక్తిగతంగా కలిసి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలుచేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించాలన్నారు. ప్రస్తుత పథకాలు పూర్తిగా కొనసాగాలంటే మనం జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరాన్ని ప్రజలకు వివరించాలన్నారు. అదే విధంగా పార్టీ గుర్తు అయిన ఫ్యాన్ గుర్తుపై ఓటేయాలని ప్రజలకు తెలియజేయాలన్నారు. దీంతో పాటు మన డివిజన్లో జరిగిన అభివృద్ధి పనులను ఓటరుకు తెలియజేయాలని సూచించారు. జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వస్తేనే సంక్షేమ పథకాలు ఇంటింటికి అందించే వలంటీర్ వ్యవస్థ కొనసాగుతుందన్న విషయాన్ని కూడా వివరించాలని బాలినేని సూచించారు. కార్యక్రమంలో మేయర్ గంగాడ సుజాత, వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షుడు కటారి శంకర్, 28వ డివిజన్ కార్పొరేటర్ నీలంరాజు సరోజ, డివిజన్ అధ్యక్షుడు నీలంరాజు రాఘవ, ప్రచార విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దామరాజు క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా



పల్లామల్లిలో వైఎస్సార్ సీపీలో చేరుతున్న కార్యకర్తలకు పార్టీ కండువాలు వేసి ఆహ్వానిస్తున్న మంత్రి మేరుగు నాగార్జున

- వైఎస్సార్ సీపీ సంతనూతలపాడు అభ్యర్థి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి మేరుగు నాగార్జున

చీమకుర్తి: తనను గెలిపిస్తే సంతనూతలపాడు అసెంబ్లీ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ అభ్యర్థి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి మేరుగు నాగార్జున హామీ ఇచ్చారు. చీమకుర్తిలో గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించి పార్టీ కార్యకర్తల్లో నూతనోత్సాహం నింపారు. పట్టణంలోని 13, 15 వార్డుల పరిధిలో స్థానిక కౌన్సిలర్లతో కలిసి ఇంటింటికి తిరిగి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అందుతున్నాయా..? అంటూ ప్రశ్నించారు. వైఎస్సార్ సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సంతనూతలపాడు అసెంబ్లీ నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న తనను ఆశీర్వదించి అండగా నిలవాలని ఓటర్లను కోరారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గత ఐదేళ్ల నుంచి నిరంతరం అందించిన సంక్షేమ పథకాలతో పేదల జీవితాలలో వెలుగులు నిండాయని, రానున్న ఐదేళ్లపాటు సంక్షేమ పథకాలు ఇలాగే కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ కన్వీనర్ క్రిష్టిపాటి శేఖరరెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ బాపతు వెంకటరెడ్డి, కౌన్సిలర్లు సోమా శేషాద్రి, తప్పెట బాబూరావు, గంగిరెడ్డి సుందరరామిరెడ్డి, మన్నం శ్రీధర్, పాలడుగు సుబ్బారావు, ఆముదాలపల్లి రామబ్రహ్మం, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో చేరిన పల్లామల్లి కార్యకర్తలు...

టీడీపీకి చెందిన 10 కుటుంబాలు మంత్రి మేరుగు నాగార్జున ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీలో చేరాయి. బుధవారం రాత్రి జరిగిన ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీలో చేరిన వారికి పార్టీ కండువాలు వేసి మంత్రి మేరుగు నాగార్జున పార్టీలోకి ఆహ్వానించారు. మాజీ వైస్ ఎంపీపీ రామసాని సూర్యచంద్రం సమక్షంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. పార్టీలో చేరిన వారిలో పెరికల బాలకోటయ్య, అంజమ్మ, రామాంజనేయులు, కోటమ్మ, సుధాకర్, రజిని, కోటేశ్వరరావు, సుశీల, వాలేరు రామకోటయ్య, లక్ష్మీకాంతం ఉన్నారు.

రెండు నెలల్లో మళ్లీ ఇళ్ల వద్దకే పెన్షన్

- మీకు న్యాయం చేసింది ఎవరో గుర్తుంచుకుని ఓటేయండి
- పేదల కళ్లలో ఆనందమే లక్ష్యంగా జగనన్న పాలన
- ఇంటింటి ప్రచారంలో బాలినేని శచీదేవి



నేతాజీకాలనీలో ప్రచారం చేస్తున్న బాలినేని శచీదేవి



ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేస్తున్న బాలినేని శ్రీకావ్య

ఒంగోలు: రెండు నెలలు ఓపిక పట్టండి.. మళ్లీ మీ ఇళ్ల వద్దకే వచ్చి వలంటీర్లు పెన్షన్ ఇస్తారంటూ ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి సతీమణి శచీదేవి వృద్ధులకు అభయమిచ్చారు. స్థానిక 50వ డివిజన్ నేతాజీ కాలనీలో గురువారం రాత్రి మహిళలతో మమేకం–స్త్రీ శక్తితో శచీదేవి కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఇంటింటి ప్రచారానికి తిరుగుతూ పెన్షనర్ల అవస్థల గురించి తెలుసుకుని ఆవేదన వ్యక్తం చేశారు. వృద్ధులు, ఇతర పెన్షన్‌దారులు వారి కష్టాలను శచీదేవి వద్ద ప్రస్తావించారు. టీడీపీ కోర్టుకు వెళ్లిందని, ఎన్నికల కమిషన్ ఆదేశాలతో ఈ కష్టం వచ్చిందని శచీదేవి వివరించారు. వలంటీర్లను పనిచేయడానికి వీల్లేదని ఆదేశాలున్నాయని, వారు ఈ పెన్షన్ల పంపిణీలో జోక్యం కూడా చేసుకోవద్దని ఉత్తర్వులు జారీ అయ్యాయని అన్నారు. ఈ నేపథ్యంలోనే సచివాలయాల వద్ద పెన్షన్ డబ్బు పంపిణీ జరుగుతోందన్నారు. జూన్ 4వ తేదీ కౌంటింగ్ పూర్తికాగానే మళ్లీ ఇంటివద్దకే వచ్చి పెన్షన్లు అందించే కార్యక్రమాన్ని వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేపడుతుందని అభయమిచ్చారు. ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా అంటూ ప్రశ్నించారు. తమకు పథకాలు వస్తున్నాయని, వలంటీర్లు ప్రతి పథకాన్ని తమకు అందించేందుకు తోడ్పడ్డారని పలువురు మహిళలు తెలిపారు. శచీదేవి మాట్లాడుతూ మీకు నిత్యం అండగా ఉండేది ఎవరో గమనించి ఎన్నికల్లో ఓటేయాలని కోరారు. కరోనా సమయంలో సైతం మీకు అండగా నిలిచి కంటికి రెప్పలా కాపాడుకుంది బాలినేని అంటూ గుర్తుచేశారు. అండగా ఉన్న వాసన్నను, మీ సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టిన జగనన్నను గెలిపించుకునేందుకు ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో 50వ డివిజన్ కార్పొరేటర్ అంబటి ప్రసాదరావు, డివిజన్ అధ్యక్షుడు జల్లిపల్లి సురేష్, కొండలు, తోటపల్లి రవి, ఎస్కే బాషా, కుమారి, రమాదేవి, గల్లా మరియమ్మ, కోటపూడి ధనమ్మ, నరసింహ, మునుస్వామి, మహిళా విభాగం జోనల్, జిల్లా, నగర అధ్యక్షులు బడుగు ఇందిర, తమ్మినేని మాధవి, చింతగుంట్ల సువర్ణ, 39వ డివిజన్ కార్పొరేటర్ గోలి లక్ష్మీకోటేశ్వరమ్మ, మేదర కార్పొరేషన్ చైర్మన్ కేతా లలిత నాంచారమ్మ, సాహిత్య అకాడమీ కార్పొరేషన్ డైరెక్టర్ బొప్పరాజు జ్యోతి, పల్లా అనూరాధ, బత్తుల మరియమ్మ, తాటిపర్తి అంజలి తదితరులు పాల్గొన్నారు.

ఒంగోలుకు రెండు మెగా టౌన్‌షిప్పులు

ఒంగోలు సబర్బన్: నగరానికి నూతనంగా రెండు మెగా టౌన్‌షిప్పులు వచ్చేశాయని మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి కోడలు, వైఎస్సార్ సీపీ యువనేత బాలినేని ప్రణీత్‌రెడ్డి సతీమణి శ్రీకావ్య అన్నారు. మహిళలతో మమేకం–స్త్రీ శక్తితో శచీదేవి కార్యక్రమంలో భాగంగా గురువారం రాత్రి శ్రీకావ్య ఇంటింటి ప్రచారం నిర్వహించారు. స్థానిక 15వ డివిజన్‌లోని రామ్‌నగర్ నాలుగో లైన్‌లో ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలు మాట్లాడుతూ ఇళ్ల పట్టాల లబ్ధిదారులైన దంపతులకు దుస్తులు పెట్టి మరీ పట్టాలు అందజేశారని గుర్తు చేసుకుని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీకావ్య మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న నగరంతో పాటు ఎస్.అగ్రహారం వద్ద ఒక టౌన్‌షిప్పు, చెరువుకొమ్ముపాలెం వద్ద మరో టౌన్‌షిప్పును ఎన్నికలు పూర్తి కాగానే ప్రారంభిస్తామన్నారు. ప్రభుత్వం అందుకు సిద్ధంగా ఉందన్నారు. 15వ డివిజన్ కార్పొరేటర్ చింతపల్లి గోపీచంద్‌తో కలిసి శ్రీకావ్య ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు. కార్యక్రమంలో రామ్‌నగర్ హౌసింగ్ సొసైటీ చైర్మన్ వాకా రంగారెడ్డి, డివిజన్ అధ్యక్షుడు ఆనం శ్రీనివాసులరెడ్డి, మల్లవరపు అంజిరెడ్డి, ఎస్‌డీ ఇస్మాయిల్, చైతన్య, పసుపులేటి ఆదిలక్ష్మి, శివాజీ, దాకా శేషిరెడ్డి, వాకా అంజమ్మ, వాకా శేషిరెడ్డి, సుమతి, వాకా శేషమ్మ, మేకల రమణమ్మ, ఎం.విజయలక్ష్మి, ఆనం ప్రవీణ్‌కుమార్, ఎం.పేరమ్మ, షకీలా, శ్రీలక్ష్మి, రమ, తదితరులు పాల్గొన్నారు.

ఇశ్రాయేలు కుటుంబానికి అండగా ఉంటా

- మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి



ఇశ్రాయేలు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి

ఒంగోలు టౌన్: సహృదయుడు సిద్ధవరపు ఇశ్రాయేలు కుటుంబానికి అండగా ఉంటానని మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం ఇశ్రాయేలు జ్ఞాపకార్థ స్తుతి కూడిక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇశ్రాయేలు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా బాలినేని మాట్లాడుతూ దైవభక్తి కలిగిన ఇశ్రాయేలు అందరితో కలిసిపోయేవారన్నారు. చిరునవ్వుతో పలకరించే ఆయన మృతి విచారకరమన్నారు. తొలుత ఇశ్రాయేలు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు గోలి తిరుపతిరావు, డివిజన్ అధ్యక్షుడు తేళ్ల విక్టర్ పాల్, అవినాష్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం

- పాల్గొన్న బాలినేని ప్రణీత్‌రెడ్డి



కార్యక్రమంలో పాల్గొన్న బాలినేని ప్రణీత్‌రెడ్డి

గుమ్మళ్లపాలెం (కొత్తపట్నం): మండలంలోని గమ్మళ్లపాలెం గ్రామంలో ఈ నెల 2 నుంచి నిర్వహిస్తున్న శ్రీశ్రీశ్రీ నాభిశిల, సీతాలాంబాదేవి, గమిడి దేవతల త్రయాహ్నిక ప్రతిష్ఠ మహోత్సవం గురువారంతో ముగిసింది. హోమాలు, అభిషేకాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గురువారం ముగింపు సందర్భంగా ప్రతిష్ఠ, యజ్ఞ, పూజా కార్యక్రమాలు జరిగాయి. వైఎస్సార్ సీపీ యువనేత బాలినేని ప్రణీత్ రెడ్డి పాల్గొని టెంకాయలు కొట్టి పూజలు చేశారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయనను శాలువాతో సన్మానించారు. పది వేలమందికి అన్నదానం చేశారు. భక్తులు ప్రణీత్‌రెడ్డికి ఆప్యాయంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో కొత్తపట్నం ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి, ఒంగోలు ఎంపీపీ వల్లపోలు మల్లికార్జున్‌రెడ్డి, జిల్లా అగ్రికల్చర్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ ఆళ్ల రవీంద్రరెడ్డి, మాజీ ఎంపీపీ వాయల మోహన్‌రావు, ఉద్దగిరి వెంకట్రావు, తాతా నాంచార్లు, బండ్ల వెంకటేశ్వర్లు, బలగాని నారాయణ, తాతా శ్రీను, తుళ్లూరి సుబ్బారావు, తాతా శ్రీనివాసరావు, తుళ్లూరి వెంకటనారాయణ, బలగాని రాంమోహన్‌రావు, తుళ్లూరి కోటయ్య, తుళ్లూరి సుబ్రహ్మణ్యం, తుళ్లూరి నాంచార్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సాయిబాబా విగ్రహ ప్రతిష్ఠ

ఒంగోలు రూరల్: మండలంలోని దేవరంపాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ షిరిడీ సాయిబాబా మందిరంలో శ్రీ షిరిడీ సాయిబాబా విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ యువనేత బాలినేని ప్రణీత్‌రెడ్డి పాల్గొనగా స్థానిక నాయకులు, కార్యక్రమ నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మహాగణపతి, దత్తాత్రేయ, సత్యసాయిబాబా, సీతారామస్వామి లక్ష్మణ సమేత ఆంజనేయస్వామి, కనకదుర్గ, అమరలింగేశ్వరస్వామి, ఆదిశేషుల జంటనాగులు, ఆలయ శిఖర కళశం, గ్రామంలో అభయాంజనేయస్వామి, పోలేరమ్మ, మహాలక్ష్మమ్మ, అంకమ్మతల్లి, బొడ్డురాయి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాల్లో ప్రణీత్‌రెడ్డి పాల్గొన్నారు. ఆలయ పండితులు తీర్థప్రసాదాలు అందజేసిన అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.

ప్రతిష్ఠలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలినేని



మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి

ఒంగోలు మెట్రో: మహాలక్ష్మి అమ్మవారి ధ్వజస్తంభం, శ్రీ మంజునాథేశ్వరస్వామి ప్రతిష్ఠ మహోత్సవాన్ని స్థానిక కొత్తపట్నం బస్టాండ్ నల్లూరి నర్సింగ్ హోం వద్ద గల శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. గురువారం మూడోరోజు ఉదయం మంగళ వాయిద్యాలు, వేద పారాయణం, విఘ్నేశ్వర పూజ, దాతు రత్నపూజ, యంత్ర స్థాపన, ప్రాణ ప్రతిష్ఠ, కన్యా దర్శనం పూజలను శైవాగమ ప్రవర్త ప్రతిష్ఠాచార్యులు కృష్ణచైతన్యశర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి పాల్గొనగా, ఆలయ అర్చకుడు శ్రవణకుమార్‌శర్మ పూర్ణకుంభం, వేదమంత్రాలతో స్వాగతం పలికి మహాలక్ష్మి అమ్మవారికి, నూతన ధ్వజస్తంభానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి దీవెనలు అందుకున్నారు.

వడదెబ్బపై అప్రమత్తత అవసరం

- ప్రాణనష్టం జరగకూడదు
- వేసవిలో తాగునీటి ఇబ్బందులు రాకుండా చర్యలు
- కలెక్టర్ దినేష్‌కుమార్



మాట్లాడుతున్న కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్

ఒంగోలు అర్బన్: వేసవి తీవ్రత దృష్ట్యా వడదెబ్బ తగిలి ప్రాణ నష్టం జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని, వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు విస్తృతమైన అవగాహన కల్పించాలని కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. వేసవిలో తీసుకోవాల్సిన చర్యలపై క్యాంపు కార్యాలయంలో గురువారం జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ వేసవి చర్యల్లో సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలన్నారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతలకు మనుషులకు, పశువులకు ప్రాణ నష్టం జరగకుండా చూడాలన్నారు. దీర్ఘకాలిక రోగాలతో బాధపడుతున్న వారికి, గర్భిణులు, బాలింతలు, వృద్ధులకు ఆరోగ్యపరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలన్నారు. ఆ దిశగా ఆశాలు, ఏఎన్‌ఎంలతో ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంచాలన్నారు. పశువుల దాహార్తి తీర్చేలా నీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. సాగర్ నుంచి వచ్చే నీటితో జాగ్రత్తగా చెరువులు నింపేలా చర్యలు తీసుకోవాలన్నారు. నీరు చోరీ జరగకుండా ఆర్‌డబ్ల్యూఎస్, పోలీసు, రెవెన్యూ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలన్నారు. నిర్దేశించిన కోటా ప్రకారం మంచినీటిని కాంట్రాక్టర్లు సరఫరా చేస్తున్నారో లేదో పర్యవేక్షించాలన్నారు. డీఆర్‌డీఏ, మెప్మా, మున్సిపాలిటీల ఆధ్వర్యంలో చలివేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. అందుకోసం స్వచ్ఛంద సంస్థల సహకారం కూడా తీసుకోవాలని సూచించారు. ఎస్‌హెచ్‌జీ మహిళలతో చలివేంద్రాలు నిర్వహించాలన్నారు. ఉపాధి పనుల్లో కూలీలకు తాగునీరు, ఓఆర్‌ఎస్ ప్యాకెట్‌లు అందుబాటులో ఉంచడంతో పాటు పని ప్రదేశాల్లో నీడ ఉండేలా ఏర్పాట్లు చేయాలన్నారు. ఎండ తీవ్రత సమయాల్లో ప్రజలు ఇళ్లలో ఉండేలా చూడటంతో పాటు డీ హైడ్రేషన్ కాకుండా తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో డ్వామా పీడీ అర్జునరావు, డీఎంహెచ్‌ఓ రాజ్యలక్ష్మి, పశుసంవర్ధక శాఖ అధికారి బేబిరాణి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ మర్దన్ అలీ, ఐసీడీఎస్ పీడీ వసుంధర, మెప్మా పీడీ రవికుమార్, కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు, సచివాలయాల నోడల్ అధికారి ఉషారాణి, సీపీఓ వెంకటేశ్వర్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

మద్యం సీసాల లారీ బోల్తా



బోల్తా పడిన లారీ నుంచి పక్కన పెట్టిన మద్యం, బీరు సీసాలు

చీమకుర్తి: పేర్నమిట్ట మద్యం డిపో నుంచి చీమకుర్తి వస్తున్న మద్యం సీసాల లారీ బోల్తాపడింది. గురువారం సాయంత్రం చీమకుర్తికి సమీపంలో కర్నూలు రోడ్డుపై ఈ సంఘటన జరిగింది. లారీ బోల్తాపడటంతో లారీలో ఉన్న 150 లిక్కర్ సీసాల బాక్స్‌లు, 150 బీరు సీసాల బాక్స్‌లు చెల్లాచెదురై రోడ్డు పక్కన పడ్డాయి. వాటిలో 16 లిక్కర్ సీసాలు, 23 బీరు సీసాలు పగలడంతో మద్యం, బీరు నేలపాలైంది. వాటి వాటి విలువ సుమారు రూ.2 లక్షల వరకు ఉంటుందని చీమకుర్తి ఎక్సైజ్ సీఐ మారయ్య తెలిపారు. నష్టపోయిన మద్యం విలువను రవాణా చేస్తున్న వాహన యజమాని భరించాల్సి ఉంటుందని, దాని వలన ప్రభుత్వానికి ఎలాంటి నష్టం వాటిల్లలేదని మారయ్య తెలిపారు. ఎండల తీవ్రత కారణంగా లారీ టైర్ పేలడంతో ఈ ప్రమాదం జరిగిందన్నారు. పేర్నమిట్ట మద్యం డిపో ఎస్సై దేవి సంఘటన ప్రాంతాన్ని సందర్శించి వివరాలు నమోదు చేసుకున్నారని తెలిపారు.

వివాహిత అదృశ్యం

మద్దిపాడు: మండలంలోని నేలటూరివారిపాలెంలో నివసిస్తున్న ఇండ్ల లక్ష్మీశిరీష (28) కనిపించడం లేదని ఆమె భర్త రాంబాబు గురువారం మద్దిపాడు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ నెల ఒకటో తేదీ కూరగాయలు తీసుకుని వస్తానంటూ ఇంటి నుంచి బయటకు వెళ్లిందని, అనంతరం కనిపించకపోవడంతో బంధువులకు ఫోన్లు చేసి విచారించామని తెలిపారు. అయినా సమాచారం తెలియకపోవడంతో మద్దిపాడు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. మద్దిపాడు ఎస్సై వి.మహేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఎటువంటి క్లూ లభించకపోవడంతో ఆమె భర్త చెప్పిన అనుమానితులపై నిఘా ఉంచి సమాచారం సేకరిస్తున్నారు.

12న ఈవీఎం ర్యాండమైజేషన్

- ఈవీఎం గోదాము పరిశీలించిన కలెక్టర్

ఒంగోలు అర్బన్: సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఈనెల 12వ తేదీ ఈవీఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియ ప్రారంభించనున్నట్లు కలెక్టర్, ఎన్నికల అధికారి ఏఎస్ దినేష్‌కుమార్ తెలిపారు. స్థానిక మామిడిపాలెంలోని ఈవీఎం గోదామును గురువారం కలెక్టర్ పరిశీలించి ర్యాండమైజేషన్‌కు చేపట్టాల్సిన ఏర్పాట్లపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. మొదటిగా ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్‌లు, అనంతరం అసెంబ్లీ నియోజకవర్గాలకు బ్యాలెట్ యూనిట్‌లు, కంట్రోల్ యూనిట్‌లు, వీవీ ప్యాట్‌లను పంపాలన్నారు. అందుకోసం వాటిని వేరు చేసే ప్రక్రియ మొత్తాన్ని వీడియో రికార్డు చేయాలని, నియోజకవర్గాల వారీగా కేటాయింపునకు సంబంధించిన వివరాలను అప్పటికప్పుడే ఈవీఎంల మేనేజ్‌మెంట్ సిస్టం (ఈఎంఎస్) అప్లికేషన్‌లో నమోదు చేయాలన్నారు. విధుల్లో పాల్గొనే సిబ్బందికి ముందుగానే శిక్షణ ఇవ్వాలన్నారు. ర్యాండమైజేషన్ చేసిన ఈవీఎంలను ప్రత్యేక వాహనాల్లో నియోజకవర్గాల స్ట్రాంగ్ రూంలకు తరలిస్తామని తెలిపారు. కలెక్టర్‌తో పాటు డీఆర్‌ఓ శ్రీలత, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి శ్రీకాంత్‌కేదార్‌నాథ్, ఈ విభాగం సూపరింటెండెంట్ నాగిరెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు అధికారులు, ఉద్యోగ సంఘాల అభినందనలు

ఒంగోలు అర్బన్: కలెక్టర్‌గా ఏఎస్ దినేష్‌కుమార్ బాధ్యతలు స్వీకరించి గురువారానికి రెండు సంవత్సరాలు పూర్తయింది. ఈ సందర్భంగా జిల్లా అధికారులు, పలు ఉద్యోగ సంఘాల నాయకులు ప్రకాశం భవనంలో కలెక్టర్‌ను కలిసి పుష్పగుచ్ఛాలు, శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ రెండేళ్ల కాలంలో జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేయడంతో జిల్లా అభివృద్ధికి తనవంతు కృషి చేశానన్నారు. కలెక్టర్‌కు అభినందనలు తెలిపిన వారిలో ఆర్డీఓ సుబ్బారెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ మర్దన్ అలీ, డీఎంహెచ్‌ఓ రాజ్యలక్ష్మి, సచివాలయాల నోడల్ అధికారి ఉషారాణి, ప్రభుత్వ ఉద్యోగుల ఫెడరేషన్ జిల్లా చైర్మన్ ఎండ్లూరి చిట్టిబాబు, ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఆర్‌వీఎస్ కృష్ణమోహన్, కలెక్టరేట్ అధ్యక్షుడు ఊతకోలు శ్రీనివాసరావు, ఇతర నాయకులు దానియేలు, కాశీ, ప్రశాంత్, షమ్మి, పలు శాఖల అధికారులు ఉన్నారు.



కలెక్టర్‌కు అభినందనలు తెలుపుతున్న ఏపీఆర్ఎస్ఏ నాయకులు

నేడు బాబు జగ్జీవన్‌రామ్ జయంతి ఉత్సవాలు

ఒంగోలు సెంట్రల్: సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ 117వ జయంతి మహోత్సవాన్ని శుక్రవారం నిర్వహించనున్నట్లు జిల్లా సోషల్ వెల్ఫేర్ డీడీ ఎస్.లక్ష్మానాయక్ తెలిపారు. కార్యక్రమానికి కలెక్టర్ ఎఎస్ దినేష్‌కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని నెల్లూరు బస్టాండ్ వద్ద ఉన్న డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తారని పేర్కొన్నారు.

వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ...

ఒంగోలు: వైఎస్సార్ సీపీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి నిర్వహించనున్నట్లు పార్టీ ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు పసుమర్తి గోపీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి హాజరవుతారన్నారు.

భక్తిశ్రద్ధలతో శ్రీగిరి గిరి ప్రదక్షిణ

ఒంగోలు మెట్రో: స్థానిక శ్రీగిరి గిరి ప్రదక్షిణను గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీగిరి గిరి ప్రదక్షిణ కమిటీ ఉపాధ్యక్షుడు దాసరి నారాయణరావు, కార్యదర్శి త్రిపురం మల్లికార్జునరావు, వందలాది మంది భక్తులు గోవింద నామాలు పలుకుతూ పాల్గొన్నారు. స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగిస్తూ గరుడ, హనుమాన్, శంఖు, చక్ర, నామాలు చేతబట్టి శ్రీగిరి పాదపీఠం వద్ద గల బాపూజీ గోశాల వద్ద గోపూజ నిర్వహించారు. గోమాత ముందు నడవగా నాద స్వరముల మధ్య శ్రీగిరి గిరి ప్రదక్షిణ పూర్తి చేశారు. అనంతరం స్వామివారి దర్శించి పరవశులయ్యారు. శ్రీగిరి గిరి ప్రదక్షిణ కమిటీ అధ్యక్షుడు రాధా రమణగుప్తా జంధ్యం, సహకార్యదర్శి నేరెళ్ల శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యుడు ధనిశెట్టి రాము తదితరులు కార్యనిర్వహణ చేశారు.